నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం | 15 ఏప్రిల్ 2025 | పేజీలు 8

# బీఆర్ అంబేద్కర్‌కు నివాళులు



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :**

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ జిల్లా కలెక్టరు ఆనంద్ తో కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వీఆర్సీ సెంటర్‌లో గల విగ్రహానికి పూలమాల వేసి సోమవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని సందర్భంగా ఆ మహానుబావుడి సేవలను

-మిగతా 2లో

## శివారు కాలనీల అభివృద్ధికి కృషి

### టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్, రామ్మూర్తి లే అవుట్ మాస్టర్స్ కాలనీలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సందర్శించడం జరిగింది. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలలకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్.. సహాయ సహకారాలతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఇప్పటికే 191 కోట్ల రూపాయల వ్యయంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. అలాగే శివారు ప్రాంతాల అభివృద్ధికై ఇప్పటికే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా 23వ డివిజన్ రామ్మూర్తి లేఔట్, మాస్టర్స్ కాలనీలో రోడ్లు, డ్రైన్లు ఏర్పాటుకు కృషి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దుద్దగుంట (ఒరిస్సా) శ్రీనివాసులు రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కనపర్తి గంగాధర్, టీడీపీ నాయకులు పాతపాటి పుల్లారెడ్డి, పామూరు సుధాకర్ రెడ్డి, మేకల మధు, చల్ల (వార్త) సుబ్బన్న, అబ్బు వెంకటరమణ, మల్లికార్జున్ రెడ్డి, శివయ్య, కాకు చిన్న మల్లికార్జున, మురళి, మల్లికార్జున, కేశవులు, పాలేటి శివ, పాల వెంకట రమణయ్య, మేకల రాజన్న, ఉడతా సుధాకర్, వినయ్ కుమార్, నరసింహా రెడ్డి, నాగిరెడ్డి, బాబునాయుడు, జడ ప్రసాద్ పాల్గొన్నారు.

- రైతుల అభివృద్ధిలో ప్రశాంతమ్మది ప్రత్యేక శైలి
- జిల్లాలో ధాన్యం కొనుగోలులో కోవూరు నియోజకవర్గం సరికొత్త రికార్డు
- ఇప్పటి వరకు జిల్లాలో 83 వేల టన్నులు సేకరించగా.. కోవూరు నుంచే 38 వేల టన్నుల కొనుగోలు
- దాదాపు 46 శాతం కొనుగోలు నియోజకవర్గం నుంచే
- ముందుచూపుతో పంట కాలువల్లో పూడిక తీత.. రైతులకు తొలగిన వరద బెడద
- ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారం
- ఎమ్మెల్యే ప్రశాంతమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న అన్నదాతలు



## రైతు క్షేమం.. ప్రశాంతమ్మ ఆశయం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నీరు అందుతుందో లేదో తెలియదు.. సకాలంలో విత్తనాలు అందవు.. పంట చేతికివచ్చినా ఎక్కడ ఎవరికి అమ్మాలో అర్థంకాదు.. అమ్మినా దళారుల చేతిలో చిక్కి నష్టాలు చవి చూడటం తప్పని పరిస్థితి. ఇది గత 5 ఏళ్లలో కోవూరు నియోజకవర్గంలో అన్నదాతల దయనీయ స్థితి. నిత్యం సమస్యల వలయంలోనే పంటను పండిస్తూ నష్టాలతో సహవాసం చేసేవారు. కానీ నేడు పరిస్థితి మారింది. కోవూరు నియోజకవర్గానికి ప్రశాంతమ్మ ఎమ్మెల్యే అయ్యాక.. అన్నదాతల జీవితాల్లో మార్పు కనిపిస్తోంది. నవ్యమైన ఆలోచనలు, స్పష్టమైన ప్రణాళికలతో రైతులకు దన్నుగా నిలుస్తూ.. రైతుల ముఖాల్లో సంతోషం నింపుతోంది. జిల్లాలో ఇప్పటివరకు జరిగిన ధాన్యం అమ్మకాల్లో దాదాపు 46శాతం ఒక్క కోవూరు నియోజకవర్గం నుంచే జరిగిందంటే అందులో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ చూపిన చొరవ, సమస్యలను పరిష్కరించడంలో ఆమె తెగువ మరెవరికీ సాధ్యం కాదు. కోవూరు డెల్టా ప్రాంతంలో



వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నవారు అధికం. 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతుల సంక్షేమం కోసం పాటుపడతామని ఎమ్మెల్యే ప్రశాంతమ్మ హామీనిచ్చారు. నాడు రైతులు తన దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే అయిన వెంటనే కోవూరు నియోజకవర్గవ్యాప్తంగా అనేక పనులు చేపట్టి రైతుల అవస్థలు తొలగించారు.

### ధాన్యం కొనుగోలులో రికార్డు..

ఇటీవల జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా

-మిగతా 3లో

## జయభారత్ హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం




**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**

భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సింహపురి వైద్య సేవా సమితి ఆధ్వర్యంలో జయభారత్ హాస్పిటల్ ప్రాంగణంలో సమితి కోశాధికారి గుర్రం సుధాకర్ అధ్యక్షతన రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎస్ నగర సంఘ్ చాలక్ డాక్టర్ బీఎస్ రెడ్డి

2లో




తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి వెల్లడి

## అక్రమ మైనింగ్ చేస్తున్నవారే..

# అక్రమ మైనింగ్ జరిగిందంటూ కేసులా !

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ప్రస్తుతం అక్రమ మైనింగ్ చేసేవారే అక్రమ మైనింగ్ జరిగిందంటూ కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని తిరుపతి ఎంపీ గురుమూర్తి వెల్లడించారు. సోమవారం జిల్లా వైసీపీ కార్యాలయం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదనే దానికి ప్రత్యక్ష నిదర్శనం కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అక్రమ కేసులతో వేధించడమేనన్నారు. జిల్లాలో ఏ నియోజకవర్గంలో ఎవరికి కష్టం వచ్చినా అండగా నిలబడతాడనే కారణంతోనే గోవర్ధన్‌రెడ్డిపై అక్రమ కేసులు బనాయించడం జరిగిందన్నారు. ఎక్కడ ఏ అన్యాయం

-మిగతా 3లో

## వేణుగోపాలస్వామి రథోత్సవం



3లో..

# భగ్గుమంటున్న వరిగడ్డి ధరలు

- వర్షాలు లేనందున కనుమరుగైన పచ్చిక
- ఆపై వరి పంట అంతంత మాత్రమే
- పశువుల మేతకు తప్పని అగచాట్లు
- దూర ప్రాంతాలకు వెళ్లి కొనుగోళ్లు

మెట్ట ప్రాంతంలో పచ్చిక కరువు అయింది. దీంతో పశువులకు మేతను అందించేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రస్తుత ఏడాది వర్షాభావం పరిస్థితుల వల్ల వరి పంట కూడా అంతంత మాత్రమే రైతులు వేయడంతో వరిగడ్డి ధరలు కూడా రెక్కలు వచ్చాయి. దీంతో పసు రైతులు పశువులకు మేతను అందించేందుకు దూర ప్రాంతాలకు వెళ్లి కొనుగోలు చేసి అగచాట్లు పడుతున్నారు. కనీసం భూములు అదునైన వర్షపాతం కూడా పడకపోవడంతో మెట్ట రైతులు పరిస్థితి దయనీయంగా మారింది. త్రాగు, సాగునీరు మనుషులకు, పంటలకు ఎంత ప్రాధాన్యమో పశువులకు మేత అందించడం కూడా అంతే ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఈ నేపథ్యంలో ఎన్నడూ లేని విధంగా పశువులకు మేత కూడా కరువు అవడంతో వరిగడ్డి ధరలు భగ్గుమంటున్నాయి. వివరాల్లోకి వెళ్తే..


మర్రిపాడు, మేజర్‌న్యూస్ :

జిల్లాలోని ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో దాదాపు అన్ని మండలాల్లోనూ సాగు తాగునీరుతో పాటు పశువులకు దానా కూడా కరువైంది. ప్రస్తుత ఏడాది వర్షాలు సక్రమంగా లేనందున కనీసం అటవీ ప్రాంతంలో కూడా పచ్చిక బయలు కనిపించిన దాఖలాలు లేవు. దీంతో పశువులకు మేత అందించడం పశు రైతులకు గగనమైంది. వీటితో పాటుగా మేకలు, గొర్రెలకు కూడా మేత కరువు అవడంతో ఆ రైతుల పరిస్థితి దయనీయంగా తయారవుతోంది. ఈ మెట్ట ప్రాంతంలో సాగునీరు లేక పంటలు పండించడం గగనమైన తరుణంలో ఎక్కువ శాతం పాడి మీదే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు ఎక్కువగానే ఉన్నాయి. లక్షల రూపాయలను వెచ్చించి పశువులను గొర్రెలను మేకలను కొనుగోలు చేసి వాటిని కాపరుల కాసుకుంటూ జీవిస్తున్న తరుణంలో ప్రస్తుత ఏడాది వరుణుడు కూడా కరుణించకపోవడంతో ఆ పశు రైతుల పరిస్థితి కూడా అగమ్య గోచరంగా తయారైంది. కొంతమంది పశు మేకల గొర్రెల రైతులు పక్క ప్రాంతాలకు వెళ్లి వాటికి పశుగ్రాసం అందిస్తున్నారు. ఇక ప్రధాన సమస్య ఏమిటంటే పశువులకు వరిగడ్డి అందించడం కూడా సమస్య గా మారింది. వరిగడ్డి ధరలు ఆకాశాన్నింటి భగ్గుమని వినిపిస్తుండడంతో వాటిని కాపాడుకునేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు చేసి కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మెట్ట ప్రాంతాలైన మండలాల్లో కూడా ఆ వరిగడ్డి దొరకడం కష్టతరమైంది. డెల్టా ప్రాంతం మండలాలకు వెళ్లి రైతులు వరిగడ్డిని కొనుగోలు చేయాలంటే హడలెత్తిపోతున్నారు. గతంలో రైతులు దగ్గరుండి వరి కోతలు కోసి వాములు వేసేవారు. ఈ నేపథ్యంలో వరిగడ్డి కట్టలు కట్టి కట్టకు ఇంత ధర వెచ్చించి అమ్మేవారు. కానీ ప్రస్తుతం మిషన్ ద్వారా వరిగడ్డిని ఏర్పాటు చేయడంతో చుట్టాలుగా ఏర్పడి అమ్మకాలు సాగిస్తున్నారు. ఆ చుట్ట వరిగడ్డి ధర 80 రూపాయల నుంచి 100 రూపాయలు ఉండడంతో ఒక ట్రాక్టర్ తప్పు వరిగడ్డి ధర ఎనిమిది వేల నుంచి పదివేల రూపాయలు పలుకుతోంది. మరో గత్యంతరం లేని పరిస్థితుల్లో పశు రైతులు వరిగడ్డిని కొనుగోలు చేసి మేతను అందించక తప్పడం లేదు. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుత ఏడాది పశువులకు మేత కూడా అందించడం గగనం అవడంతో ఆ పశు రైతుల ఆవేదనకు అంతులేకుండా పోతుంది.



## జయభారత్ హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం

(మొదటి పేజీ తరువాయి)




పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. రక్తదానం చేయడం వలన ఒకరికి ప్రాణదానం చేసిన వార మవుతామన్నారు. మాములుగా చనిపోయిన తరువాత అవయవ దానం చేస్తారు. కానీ రక్తదానం మనకు తెలిచే చేస్తాం ఇది గొప్ప విషయమని రక్తదాతలను అభినందించారు. మరో అతిథి పోలయ్య మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సంద ర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా అభినందించాల్సిన విషయ మని తెలిపారు. ఈ శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని గిరిజనలకు, పేదవారికి ఉపయోగించి చాలా మంచి పని చేస్తున్నారని తెలిపారు. కార్య క్రమంలో భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి జేపీ జైన్ పాల్గొని రక్తదాతలకు అభినందనలు తెలియజేశారు. మొత్తం 36 మంది రక్తదానం చేశారు. కార్యక్రమాన్ని డిప్యూటీ మేనేజర్స్ వెంకటేష్, కృష్ణారెడ్డి, మనోహర్ పర్యవేక్షించారు.

## అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని టిడిపి నాయకులు బెజవాడ వంశీరెడ్డి అన్నారు. విడవలూరు మండలం ఉటుకూరు పంచాయతీ హరిజనవాడలో సోమవారం స్థానిక యువకులు నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వంశి రెడ్డి మాట్లాడుతూ.. ఊటుకూరు హరిజనవాడ యువకుల ఆహ్వానం మేరకు అంబేద్కర్ జయంతి వేడుకలు పాల్గొన్న సంతోషంగా ఉందన్నారు. ఇన్ని సంవత్సరాలు అవుతున్నా ఊటుకూరు హరిజనవాడలో అంబేద్కర్ విగ్రహం లేకపోవడం బాధాకరమని, రాబోయే రోజుల్లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘనంగా వేడుకలు నిర్వహిస్తామన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## డొక్కా సీతమ్మ స్ఫూర్తితో చలివేంద్రం ఏర్పాటు

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుతో.. టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు విస్తృతంగా సేవా కార్యక్రమాలు
- చలివేంద్రం ప్రారంభించిన జనసేన పార్టీ నేత నూనె మల్లికార్జున యాదవ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రముఖ సంఘసంస్కర్త డొక్కా సీతమ్మ స్ఫూర్తితో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జనసేన పార్టీ సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన జీఎన్‌టి రోడ్డులో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుతో, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజాసేవ కోసమే జనసేన పార్టీ ఆవిర్భవించిందన్నారు. వేసవి తాపానికి ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనిని పాదాచారులు, వాహన చోదకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు సేవ చేసేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. ఇది మా నాయకుడు పవన్ కళ్యాణ్ చూపిన బాట అని వ్యాఖ్యానించారు. నిస్వార్థ సేవ చేయడమే మా లక్ష్యమని నూనె మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ఎలాంటి కార్యక్రమాలకైనా సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలు గత ఎన్నికల్లో మాపై చూపిన ప్రేమ అభిమానాలు ఎన్నటికీ మరువలేమన్నారు. సమ సమాజ స్థాపనకు.. పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని తెలిపారు. స్వార్థ రాజకీయాలను తరిమికొడతామన్నారు. కార్యక్రమంలో గునుకుల కిషోర్, చంద్రశేఖరెడ్డి, ఆఫీస్ ఇంచార్జి జమీర్, సుధామాధవ్, అనుదీప్ రెడ్డి, ఖరీం, వెంకట్ తాల్లూరి, వర్షాచలం రాజేష్, పోలయ్య, పవన్, మనోజ్, హరి, శ్రీకాంత్, అనిల్, చంటి, మహేష్, ప్రసన్న, కృష్ణవేణి, జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు

(మొదటి పేజీ తరువాయి)

మరోసారి స్మరించుకుంటూ అందరితో కలిసి ఘనంగా నివాళులర్పిస్తున్నామన్నారు. నవ భారత సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న మహాశక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆయన భావాలకు మరణం లేదని చెప్పవచ్చున్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం విద్యను వ్యాప్తి చేయడం, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం, వివక్షను దూరం చేయడం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రధాన లక్ష్యంగా పని చేశారన్నారు. ఈ నేపథ్యంలోనే అణగారిన వర్గాల సమస్యలను పరిష్కరించడానికి బహిష్కృత్ భారత్ వార్తాపత్రిక 1927 ఏప్రిల్ 3న ప్రారంభించారన్నారు. ఒక గొప్ప ఎకనామిస్టూ, సామాజిక కార్యకర్తగా, రాజకీయ నేతగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్లో 8 ఏళ్ల కోర్సును కేవలం 2 ఏళ్ల 3 నెలల్లో పూర్తి చేశారు. ఇందుకోసం ఆయన రోజుకు 21 గంటలు చదువుకునేవారు. ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. స్వాతంత్ర్యం అనంతరం 1947లో దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ తొలి మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా నియమితులయ్యారు. రెండు వారాల తరువాత ఆయన భవిష్యత్ భారత గణతంత్ర రాజ్యానికి రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా నియమితులయ్యారన్నారు. డాక్టర్ అంబేద్కర్ ప్రధానంగా సమానత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం వంటి దళితుల హక్కుల కోసం పోరాడారన్నారు. భారత త్రివర్ణ పతాకంలో "అశోక చక్ర"కు స్థానం కల్పించిన ఘనత కూడా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు దక్కుతుందన్నారు. దేశ రాజ్యాంగాన్ని రూపొందించినందున అంబేద్కర్ 'భారత రాజ్యాంగ పితామహుడు' అని కూడా పిలుస్తారు. భారత ప్రభుత్వం అంబేద్కర్‌ని 1990లో అత్యుత్తమ "భారత రత్న" అవార్డుతో సత్కరించారని ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. నేను, నా దేశం ఈ రెండింటిలో నా దేశమే అత్యంత ముఖ్యమైందని, ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడవుతాడని, జీవితంలో విలువలు నేర్పించేదే నిజమైన విద్య అని, మాట్లాడాల్సిన చోట మౌనంగా ఉండటం, మౌనంగా ఉండాల్సిన చోట మాట్లాడటం.. రెండూ తప్పే.. అని, ఇవి బీఆర్ అంబేద్కర్ సూక్తులని, బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అణుగుణంగా యువత నడుచుకోవాలని ఆమె కోరారు.

# రైతు క్షేమం.. ప్రశాంతమ్మ ఆశయం

(మొదటి పేజీ తరువాయి)

ముమ్మరంగా ప్రారంభమైన ధాన్యం సేకరణ.. కోవూరు నియోజకవర్గంలో రికార్డులు సృష్టించింది. ఇటీవలవరకు జిల్లా వ్యాప్తంగా 83 వేల టన్నుల ధాన్యం సేకరించగా.. ఒక్క కోవూరు నియోజకవర్గంలోనే దాదాపు 38 వేల టన్నుల ధాన్యం సేక రించారు అధికారులు.. అంటే దాదాపు 46 శాతం ధాన్యం అతి తక్కువ కాలంలో సేకరించారు. ఇక మండలా లవారీగా చూస్తే అత్యధికంగా విడవలూరు మండలంలో రైతుల నుంచి 11244 టన్నుల ధాన్యం సేకరించగా.. కోవూరు మండలంలో 10,800 టన్నులు, కొడవలూరు మండలంలో 8500 టన్నులు, బుచ్చి మండలంలో 4500 టన్నులు, ఇందుకూరుపేట మండలంలో 2500 టన్నుల ధాన్యం సేకరించారు. అతితక్కువ కాలం లో ఇంతపెద్ద మొత్తంలో ధాన్యం సేకరించిన దాఖలాలు లేవని, ఇందంతా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ చొరవతోనే సాధ్యమవుతోందని అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



### పక్కా ప్రణాళికతో..

ఎమ్మెల్యే ప్రశాంతమ్మ గెలిచిన వెంటనే పంట కాలువల్లో పూడిక తీయించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ పనులు ప్రారంభం కాక ముందే ఎఫ్‌డీఆర్, ఓఅండ్ఎం డిజస్టర్ మేనేజర్ రిలీఫ్ వంటి వాటి పరిధుల్లో లేని పనులను వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సొంత నిధులు వెచ్చించి మరీ ప్రత్యేక యంత్రాలు ఏర్పాటు చేయించి చేపట్టారు. అన్ని మండలాల్లో సాగునీటి కాలువలను బాగుచేయించి నీరు సాఫీగా చివరి ఎకరా వరకు చేరేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగారు. 2023లో పంట కాలువలు సరిగా లేకపోవడం వల్ల పొలాల్లోకి నీరు చేసి పంట నష్టం జరిగిన దాఖలాలు ఉండగా.. 2025లో ఒక్క ఎకరా కూడా నష్టపోకపోవడం ప్రశాంతమ్మ ముందు చూపుకు నిదర్శనమని రైతులు కొనియాడుతున్నారు.

### పరిష్కారమే ప్రశాంతమ్మ లక్ష్యం..

రైతుల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ప్రశాంతమ్మ.. నిత్యం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలకు పరిష్కారం చూపారు. జిల్లాలో పంట చేతికి రాకముందే ముందు జాగ్రత్త చర్యగా జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తిక్ గారిని కలిసిన ప్రశాంతమ్మ కోవూరు రైతులకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలను వివరించారు. అలాగే జిల్లా పర్యటనకు వచ్చిన సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి పలు అంశాలను తీసుకువెళ్లి కొనుగోలు వేగవంతం చేయాలని నాడు కోరారు. అలాగే అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో విజయవాడలో జిల్లా మంత్రులతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్‌తో రెండుసార్లు భేటీ అయి.. పరిస్థితులను వివరించారు. అలాగే కలెక్టర్ ఆనంద్ రైస్ మిల్లర్లతో ప్రత్యేకంగా భేటీ అయి ధాన్యం కొనుగోలు సమస్యలను పరిష్కరించారు. ఇలా అన్నింటా నిరంతరం పర్యవేక్షణ, పక్కా ప్రణాళికతో ముందుకు సాగిన ప్రశాంతమ్మ.. చివరకు రైతుల జీవితాల్లో ఎప్పుడూ లేని సంతోషాన్ని నింపారు. ధాన్యం కొనుగోలులో నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపారు.

### 24 గంటల్లోనే చెల్లింపులు..

రైతుల వద్ద నుంచి సేకరించిన ధాన్యానికి కూటమి ప్రభుత్వం 24 గంటల్లోనే చెల్లింపులు చేస్తోంది. ఇప్పటికే ధాన్యం అమ్మిన వారికి చెల్లింపులు చేపట్టారు. గత ప్రభుత్వంలో ధాన్యం అమ్మిన రైతులు ప్రభుత్వం నుంచి చెల్లింపులకు నెలల తరబడి ఎదురు చూడాల్సి వచ్చేది. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితిలో మార్పు వచ్చింది. కూటమి ప్రభుత్వం తొలిప్రాధాన్యత అయిన వ్యవసాయంలో రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారు. అన్నదాత సంతోషంగా ఉండేలా నిత్యం పనిచేస్తూనే.. ధాన్యం డబ్బులను వెంటనే వారి ఖాతాలో జమ చేస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.


ఇది రైతు పక్షపాత ప్రభుత్వ మని, అన్నదాతలకు అండగా నిలుస్తుందన్నారు.

## వేణుగోపాలస్వామి రథోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామివారికి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారి రథాన్ని లాగడానికి భారీగా తరలివచ్చారు. రథోత్సవం అనంతరం భక్తులందరికీ అన్నప్రసాదం ఏర్పాట్లు చేశారు. రాత్రి స్వామి, అమ్మవార్లకు పుష్పక విమానం అలంకారంలో అలంకరించారు. అనంతరం పడారుపల్లి నగర ఉత్సవం నిర్వహించారు. దేవస్థాన అర్చకులచే అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. స్వామివారి ఊరేగింపులో మహిళల కోలాట నృత్యాలు చేస్తూ అలరించారు. చైర్మన్ చంద్రమౌళి రెడ్డి, సహాయక కమిషనర్, కార్యనిర్వహణాధికారి జె.శ్రీనివాసరావు సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

## పీఆర్‌టీయు ఆఫీస్సులో.. అంబేద్కర్ జయంతి




**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని స్థానిక పీఆర్‌టీయు ఆఫీస్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా సర్వ శిక్ష అభియాన్ ఏఎంఓ సుధీర్‌బాబు, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాటకం తిరుమలయ్య, ఉపాధ్యాయులు వెంకటరాజు, నాగేంద్ర కుమార్, సురేష్, రంగారావు, భాస్కర్, సైమాన్ కుమార్, నాగిరెడ్డి, ఆచారి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ చేస్తున్నవారే.. అక్రమ మైనింగ్ జరిగిందంటూ కేసులా !

(మొదటి పేజీ తరువాయి)

జరిగినా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున బలంగా నిలబడతాడని ఉద్దేశంతోనే ఆయన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో భాగంగానే కాకాణి గోవర్ధన్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించారని పేర్కొన్నారు. ఈ జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున బలమైన గొంతును వినిపిస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి లాంటి వారిని అణగదొక్కడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలహీనపరచాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గోవర్ధన్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులలో బలం లేదు కాబట్టి.. ఆయనకు ఎక్కడ బెయిల్ వస్తుందనే అనుమానంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో సహా బెయిల్ రాకుండా చేయడానికి అవసరమైన అన్ని అస్త్రాలను ప్రయోగిస్తున్నారని పేర్కొన్నారు. కోర్టులపై మాకు బలమైన విశ్వాసముందని, కూటమి నాయకులు ఎన్ని కుట్రలు చేసినా.. అవి కోర్టులో నిలబడవని తాము నమ్ముతున్నామన్నారు. నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లాల పరిధిలో ఎక్కడ చూసినా.. అక్రమ మైనింగ్, గ్రావెల్ తరలింపు వంటివి కూటమి నాయకులు చేస్తూ నిందలు మాత్రం వైసీపీ నాయకులపై వేస్తున్నారన్నారు. నిన్నటికి నిన్న అక్రమ మైనింగ్ జరిగే ప్రదేశాలు పరిశీలనకు తమ శాసనమండలి సభ్యులు మేరగ మురళీధర్ బయలుదేరితే, ఆయనను హౌస్ అరెస్ట్ చేయడం జరిగిందని చెప్పారు. నిజమైన మైన్ ఓనర్లు కూడా బయటి దేశాలకు సరఫరా చేసే అవకాశం లేకుండా చేసి మైన్ ఓనర్లను భయపెట్టి వారు మైనింగ్ చేసిన మెటీరియల్ కూడా తమకే అమ్మాలని, లేదంటే మైనింగ్ పర్మిషన్ రద్దు చేస్తామని బెదిరింపులు దిగుతున్నారని ఆరోపించారు. ఈవిధంగా చేయడం వలన మైనింగ్ ఆక్టివిటీస్ అన్ని ఆగిపోయి ఆ పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాలు జీవనాధారం కోల్పోయాయని వివరించారు. మైనింగ్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి రావలసిన ఫారన్ రెవెన్యూ ఆగిపోవడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కూడా పూర్తిగా పడిపోయిందని చెప్పారు. మైనింగ్‌పై ఆధారపడి చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకున్న యజమానులు కనీసం వాటి విద్యుత్ చార్జీలు కూడా కట్టలేక ఇబ్బంది పడుతున్నారు. మైనింగ్‌పై ఆధారపడిన లారీ ఓనర్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఈవిధంగా అన్ని రకాలుగా ఇబ్బంది పెడుతూ.. ఆయా సమస్యలపై గొంతు ఎత్తిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు కచ్చితంగా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు. అక్రమ కేసులకు, అక్రమ నిర్బంధాలకు భయపడి వైసీపీ నాయకులు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. ఎక్కడ అన్యాయాలు, అక్రమాలు జరిగినా.. పార్టీ నాయకులంతా ఏకమై ఉద్యమిస్తారన్నారు. అక్రమ మైనింగ్ విషయం కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలిపారు. శాసన మండలి సభ్యులు మేరుగ మురళీధర్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లౌకికవాదం అనే భావంతో సువిశాల భారతదేశానికి తాను డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా ఉండి గొప్ప రాజ్యాంగాన్ని రచించారు. అటువంటి గొప్ప రాజ్యాంగానికి తూట్లు పెడుతూ.. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో కక్షపూరితమైన రాజకీయ వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు. దీనిని మేమందరం ఖండిస్తున్నామన్నారు. ఎప్పుడో అక్రమ మైనింగ్ జరిగిందని చెబుతూ.. కాకాణిపై అక్రమ కేసులు బనాయిస్తున్న కూటమి నాయకులు.. వారు అధికారం చేపట్టిన నాటి నుండి జిల్లాలో పెట్రేగిపోతున్న మైనింగ్ మాఫియా ఎవరికి కనసన్నలో జరుగుతుందో చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఎక్కడ బెయిల్ వస్తుందోననే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ బెయిల్ అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆనాడు ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమానతను తొలగించడానికి రాజ్యాంగం ప్రసాదించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని రాజకీయ స్వార్థం కోసం వాడుకోవడం శోచనీయన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డికి బెయిల్ వస్తే వారు తిరిగి రెట్టింపు ఉత్సాహంతో జిల్లాలో పార్టీని పరుగులు పెట్టించి కూటమి ప్రభుత్వ అన్యాయాలు పోరాడుతాడని ఆయన వేధిస్తున్నారన్నారు. ఈ మధ్యకాలంలో తన దృష్టికి వచ్చిన చెన్నూరు దగ్గరలోని శ్రీనివాస మైనింగ్ కంపెనీ పరిధిలో విపరీతంగా అక్రమ మైనింగ్ జరుగుతుందని, దానిని లెజిస్ట్రేటర్‌గా కౌన్సిల్ మెంబర్‌గా తనకున్న అధికార పరిధిలో పరిశీలించి అవసరమైతే శాసనమండలిలో దాని గురించి సమస్య లేవనెత్తుదామని నేను పరిశీలనకు బయలుదేరితే హౌస్ అరెస్ట్ చేసే పరిస్థితి అన్నారు. ఈ విషయంలో పోలీసులు ప్రవర్తించిన అత్యుత్సాహం చూస్తే ఆశ్చర్యం వేస్తుందన్నారు. అప్పటికి డీఎస్పీని అనుమతి కోరామని, వారు ఎక్కువ మంది లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వస్తుందని చెప్పడంతో ప్రజా ప్రతినిధులు మాత్రమే వెళ్తామని కూడా చెప్పామన్నారు. అయినా కూడా చిన్న అవకాశం కూడా ఇవ్వలేదన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో ఈరోజు కూటమి ప్రభుత్వం చేసే చర్యలు రెట్టింపుగా నీకు తిరిగి వస్తాయని గుర్తుపెట్టుకోమని చెప్తున్నామన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ, నెల్లూరు సిటీ సమన్వయకర్త పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ సమన్వయకర్త మన విజయ్ కుమార్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడు

## బీజేపీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్ రెడ్డి



**నెల్లూరు సిటి, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, మహాత్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం వీఆర్‌సి సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అట్టడుగు స్థాయి నుండి దేశ రాజకీయాల్లో గొప్ప స్థాయికి ఎదిగిన డాక్టర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శం. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు' అని అన్నారు. అదేవిధంగా అంబేద్కర్‌ను 'భారత దేశానికి దిక్సూచి'గా కొనియాడారని, ఆయన రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. 'అంబేద్కర్ సేవలు అన్ని వర్గాల ప్రజలకు ఎనలేనివి. ఆయన జీవితమంతా సమాజ అభ్యుదయమే ధ్యేయంగా గడిపారు. ప్రజల్లో సమతా భావాన్ని నింపి, రాజ్యాంగ రూపంలో బడుగు వర్గాలకు రక్షణ కల్పించారు' అని వివరించారు. అనంతరం అక్షరమే ఆయుధంగా, ఆత్మవిశ్వాసమే ఇంధనంగా జీవించిన డాక్టర్ అంబేద్కర్, కుల నిర్మూలనకు శ్రమించిన మహోన్నత వ్యక్తి. ఆయన అడుగుజాడల్లో నడవడానికి అందరూ కృషి చేయాలి' అని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, శుద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. 'భారతరత్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహా నీయుడికి నివాళులర్పించడం నేను అదృష్టంగా భావిస్తున్నానని వంశీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర సేల్స్ ఇంచార్జ్ పి సురేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్సీ పెంచల య్య, నరసింహనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం విజయకుమార్, జిల్లా కార్యదర్శి పరుశురాం, చిలుకా ప్రవీణ్ కుమార్, కుప్పా ప్రసన్న, మోర్చా అధ్యక్షులు కరణం సుభాషిని, అశోక్ నాయుడు, లెక్కల రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు పద్మ, మింగా కిరణ్, హర్ష, వెంకటేశ్వర్లు, మారం కృష్ణ, సుబ్బారావు, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి : టీడీపీ నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం అనే కలను నిజం చేసి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించి భారతావనికి దిక్సూచిలా దారి చూపిన గొప్ప రాజనీతిజ్ఞుడు మహ నీయుడు, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రా రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆత్మకూరు మున్సి పాలిటీ బస్టాండ్ సెంటర్ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రా రెడ్డి ప్రసంగిస్తూ బడుగు, బల హీన వర్గాల అభ్యున్నతికీ ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోపారం వెంకటరమణమ్మ, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, తెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కొప్పోలు చిన్నపు రెడ్డి, కౌన్సిలర్లు గౌసేబాష, శివకోటరెడ్డి, పొడమేకల పెంచలయ్య యాదవ్, గంధళ్ళ వేణు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడుగువర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి అమోఘం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బడుగు, బలహీన వర్గాల, నిమ్న వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కృషి అమోఘమని రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచల రావు పేర్కొన్నారు. టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారెడ్డి సూచనల మేరకు ఆత్మకూరు పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద ఉన్న భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ రాష్ట్రకార్యదర్శి దావా పెంచలరావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట ఆత్మకూరు పట్టణంలోని బిఎస్సార్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దావా పెంచలరావు మాట్లాడుతూ.. బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతజాతికి ప్రతినిధి అని, ఆయనను ఒక కులానికో, ఒక ప్రాంతానికో, వర్గానికో ప్రతినిధిగా చూడటం సబబు కాదని అన్నారు. ఆనాటి సాంఘిక దురాచారాలు, కట్టుబాట్లను అధిగమించి ముందుకు సాగిన మహానేత అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించే విషయంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఎందరో మేధావులు, విశ్రాంత ఉద్యోగులు ముందుకొచ్చి పోరాడిన ఫలితంగా 'ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం' రూపకల్పన జరిగిందని అన్నారు. చదువు ద్వారానే మనిషి ఎదుగుదల సాధ్యం అని నమ్మిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. విధానపరమైన నిర్ణయాల వల్ల జరిగే అన్యాయాలను ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. చదువే మనిషి ఎదుగుదలకు పునాది, చదువు ద్వారానే విజ్ఞానం పరిణతి సాధ్యమని, అవగాహన తోనే హక్కుల కోసం పోరాడాలని నమ్మిన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని, ఆయన జీవితపర్యంతం ఇందుకోసమే తన సర్వశక్తులు వడ్డారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మాలేపాటి సోదరులను కలిసిన టీడీపీ కార్యకర్తలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలోని పలు గ్రామాల్లోని ప్రజలు సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బాని, వారి సోదరుడు పార్టీ రవీందర్ నాని వారి స్వగృహంలో కలిశారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమ స్యలపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా మని హామీ ఇచ్చారు వారు గృహాలు నిర్మించుకొనుటకు గృహ నిర్మాణానికి అవసరమైన రేకులు, సిమెంటు ఇతరములు అందించారు. అనంతరం వారు తో కలిసి విందు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మీతో పాటు తెలుగుదేశం పార్టీ పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కంచర్ల కృష్ణ పీపుల కృష్ణ శీను బాబు గోపాల్, రమణమ్మ, పొన్నూరు, అంకబాబు, హరిబాబు, మనీ, కృష్ణ, మల్లికార్జున పాల్గొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు, ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** అంబేద్కర్ జయంతి వేడుకలలో భాగంగా బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామి పాలెంలోని అంబేద్కర్ యువసేన క్రీడా మైదానంలో సోమవారం రక్తదాన శిబిరం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని సర్పంచ్ గండూరి మంజుల ప్రారంభించారు. 31 మంది రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువసేన సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు నియోజకవర్గ కమిటీ. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏసుపోగు బాబు మాదిగ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షులు భూలోకం రత్నం ఆత్మకూరు మండల అధ్యక్షులు చాట్ల వెంకటేశ్వర్లు, నాయకులు ఏసుపోగు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టీఓ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు రవాణా కార్యాల యంలో సోమవారం భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎంవీఐ రాములు ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. డాక్టర్ అంబేద్కర్ సేవలు, రాజ్యాంగం నిర్మాణం తదితరాలను రాములు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, వాహనాల యజమానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నవభారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు సోమవారం ఆత్మకూరులో ఘనం గా నిర్వహించారు. అంబేద్కర్ గారి విగ్రహానికి ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబెడ్కర్ ఆశయాలు, అయన జీవిత విశేషాలను శ్రీధర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం అధ్యక్షులు, ఆత్మకూరు నియోజవర్గం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి నల్లపరెడ్డికి అభినందనల వెల్లువ

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతి నిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి రాష్ట్ర వైసిపి అడ్వైజర్ కమిటీ సభ్యు లుగా నియమితులైన సందర్భంగా నెల్లూరులోని వారి నివాసంలో వైసీపీ సీనియర్ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి అభినందనలు తెలపడం జరిగింది.



# బాబా సాహెబ్ అంబేద్కర్‌కు మేయర్ ఘన నివాళి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా స్థానిక వీఆర్‌సీ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి మేయర్ పూలమాలలు వేసి ఘన నివాళులను అర్పించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ కళాకృతికి పూలమాలలు వేసి మేయర్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బాల్య దశ నుంచి అసమానతలను ఎదుర్కుంటూ, కష్టపడి ఉన్నత విద్యావంతునిగా ఎదిగిన అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సంఘసంస్కర్తగా భారత దేశానికీ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అంటరానితనం నిర్మూలనకు అంబేద్కర్ చేసిన కృషి వల్లే నేటి సమాజంలో సామాజిక సమానత్వం సాధించగలిగామని మేయర్ తెలిపారు. బడుగు బలహీన వర్గాలు, మహిళలు, శ్రామికుల హక్కులు, వారి ఆర్థిక స్వతంత్రం కోసం అవిశ్రాంత



పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని మేయర్ ప్రశంశించారు. అంబేద్కర్ మహాశయుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఆదర్శవంతమైన దేశ నిర్మాణానికి యువత తోడ్పడాలని మేయర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాస్ యాదవ్, అదనపు కమిషనర్ వైట నందన్, మేనేజర్ ఇనాయతుల్లా, నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ముడి కిషోర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బీకే అగ్రహారం అంబేద్కర్ కాలనీలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ఆయన చేసినటువంటి మంచి పనులకి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప మేధావి అని ఉన్నత విద్యావంతుడు ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని సమాజంలో పౌరులందరూ స్వేచ్ఛ సమానత్వం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మారెళ్ళ బ్రహ్మ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర డ్రైనేజ్ సెల్ కన్వీనర్ చల్ల హనుమారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు తిరుపతిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పరుసు మధు, జలదింకి ఎంపీటీసీ కుట్టు బోయిన మాధవరావు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వంటేరు రాకేష్, గంగ పట్ల మహేంద్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మూతిన వెంకట్రావు, మాజీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు బలబద్రం ప్రభాకర్ ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు చీదర్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వారి క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి ఇప్పుడు భారతదేశ మొత్తం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నారని తెలిపారు. ఆయన దేశానికి చేసిన సేవలు ఎనలేనివని వారు తెలిపారు. అనంతరం వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



వైఎస్ఆర్సిపి మాజీ కౌన్సిలర్సు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవిలో జాగ్రత్తలు పాటించండి

● ఆత్మకూరు సీఐ జి.గంగాధర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పోలీస్ సర్కిల్ పరిధిలో చిన్నారుల తల్లిదండ్రులు, యువత వేసవి సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.గంగాధర్ సూచించారు. ప్రస్తుతం పాఠశాలు, కాలేజీలకు సెలవులు ఇచ్చి చిన్నారులు మరియు యువకులు గ్రామాలలో ఉండి వేసవి దాటికి తమ గ్రామంలోని చెరువులు, బావుల వద్దకు వెళ్లి ఈత కొట్టే సందర్భాలలో ప్రమాదాలు చోటుచేసుకొనే అవకాశం ఉండడంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ ఎండల కారణంగా ఈత రాకపోయినా నీళ్లల్లో మునగాలి అనే సరదాతో చిన్నారులు ఇంటి నుండి బయటకు వెళ్తుంటారని చిన్నారుల కదిలికలను గమనిస్తూ చెరువుల వద్దకు నదీ ప్రవాహక ప్రాంతాల వద్దకు గ్రామాలలోని బావుల వద్దకు చిన్నారులు వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడకుండా ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని గంగాధర్ సూచించారు.

## ఎస్‌వీ పాలెంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ఎస్‌వీ పాళెంలో బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంభేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు మాట్లాడుతూ.. దళితులందరూ విద్యావంతులైనప్పుడే తమ కుటుంబాలలో జ్ఞానంతోపాటు ఆర్థిక స్వలాభం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీ పాలెం మాజీ సర్పంచి కట్టిపల్లి భవాని అంబేద్కర్ యవజన సంఘం రాష్ట్ర అద్యక్షులు ఎల్లు సాల్మన్ రాజు మాల్యాద్రి అల్లూరు మాజీ ఎంపీటీసీ పప్పు సుదాకర్ నరేంద్ర గంగపట్నం సతీష్, గోల్ల హరిబాబు, ఇసుకపల్లి సుదాకర్ తదితరులు పోల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** స్టోన్హౌస్పేట రామచంద్రపురం సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ మరణించిన జన హృదయాలలో జీవించి ఉన్నాడు. అందుకు నిదర్శనంగా కేకు కోసి జయంతిని జన్మదినం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో రత్నం నాయుడు, నరాల సుబ్బారెడ్డి, పైడిమాని సృజన, శివశంకర్, గుబ్బ శ్రీనివాసులు పైడిమన్న ఆదినారాయణ లు పాల్గొన్నారు.

## బీఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసిన టిడిపి నాయకులు సూర శ్రీనివాసులు రెడ్డి, మూడవ వార్డ్ కౌన్సిలర్ అందే ప్రత్యూష, వైష్ణవి, బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు, కాంగ్రెస్ విద్యార్థి విభాగం నాయకులకు కోవూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం అనుమ సముద్రం గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ఎస్ఐ ఏ.సైదులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు బి.ఎద్దలయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నెల్లూరు రెడ్‌క్రాస్ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ నాయకులు, యూత్, ప్రజలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం దగదర్తి మండలం శ్రీరామపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులిపాటి సందీప్, పందిపాటి తిరుపతి, కుందుర్తి వెంకటేశ్వర్లు, కుందుర్తి చెన్నకేశవులు, జక్కల వెంకటకిషోర్, కుందుర్తి వెంకటేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగుళ్ళలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మురుగుళ్ళ గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో వి.నారాయణ రావు, పి.శ్రీరాములు, కె.శ్రీనివాసులు, ఏ.శ్రీలత, స్కూల్ హెడ్ మాస్టర్, పాల్గొని అంబేద్కర్ ఆశయాలను, చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులను తొడేటి పెంచల ప్రసాద్ టీచర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోడేటి అన్నపూర్ణ, గొర్రి పర్తి విజయ భారతి, బందేల అంజయ్య, కె.వెంకట శేషయ్య, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు.

## కైలాసం ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఇందుకూరుపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ నిర్మాతకు బిజెపి మండల అధ్యక్షులు కైలాసం. శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోఈదూరు. వేమయ్య, సిహెచ్ గాంధీ, చిన్నా, రాహుల్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత సార్ధకత డాక్టర్ అంబేడ్కర్‌తో సాధ్యం

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో మూడవ వార్డు కౌన్సిలర్ ప్రత్యూష ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీడీపీ నేత సూరా శ్రీని వాసులరెడ్డి, చేనేత రాష్ట్ర డైరెక్టర్ తాళ్ల స్వామి, బిజెపి నేత కాసా శ్రీనివాసులు, జనసేన నేత తుమ్మల ప్రసాద్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ అంబేద్కర్.. జాతినిర్మాణ రూపశిల్పి అని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. ముందు చూపుతో రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన బి.ఆర్ అంబేద్కర్ భారతీయుడు కావడం మన అదృష్టం అన్నారు. ఆర్టికల్ 15 ద్వారా మహిళలకు ఓటు హక్కు కల్పిస్తూ మహిళా సాధికారతే ధ్యేయంగా ఆయన కృషి చేశారని తెలిపారు. ఎంతకాలం బతికామన్నదే కాదు ఎంత గొప్ప విలువలతో బతకామన్నదె ముఖ్యం.. మనకోసం బ్రతికితే మనమే జీవిస్తాం.. జనం కోసం జీవిస్తే జనంలో చిరస్థాయిగా నిలబడతాం అన్న అంబేద్కర్ వ్యాఖ్యలను వారు గుర్తు చేశారు. ఎన్నో పోరాటాలు ఉద్యమాలుచేసి భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికే చాటి చెప్పిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కౌన్సిలర్ ప్రత్యూష జన్మదిన



వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి సర్పంచ్ పెంచలయ్య, కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి, బిజెపి నాయకులు కళ్యాణ్, టీడీపీ నాయకుడు రమేష్, కాంట్రాక్టర్ చిరమణ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలతో ప్రతి ఒక్కరు నడవాలి

మల్లూరు టీడీపీ గ్రామ కమిటీ ఇన్‌చార్జ్ నీళ్ళరాంబాబు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మహనీయుల ఆశయాలతో ప్రతి ఒక్కరు నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని మల్లూరు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఇన్‌చార్జ్ నీళ్ల



రాంబాబు అన్నారు. సోమవారం మల్లూరు గ్రామ సచివాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో గ్రామస్తులు అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమం గురించి ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేదరికంలో పుట్టి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఎన్నో కష్టాలు ఎదుర్కొని భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక ఆధ్వర్యంలో.. బీఆర్ అంబేద్కర్ జయంతి



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక దండాయుధాపురం నుంచి ర్యాలీ జరుపుకుంటూ అంబేద్కర్ గారి విగ్రహం వద్దకు వచ్చి మాల వేసి ఆయనకి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఎన్నో కష్టాలనీ అవమానాలనీ ఎదుర్కొన్నారనీ అన్ని అవమానాలకు గురి అయి కూడా అతను గుండె ధైర్యంతో 32 డిగ్రీలను పూర్తి చేసి 50వేల గ్రంథాలను రచించారనీ పేర్కొన్నారు. అమెరికా, ఇంగ్లాండ్ దేశాలలో విద్యను పూర్తి చేసుకుని భారతదేశానికి వచ్చాక దేశంలో ఉన్న అప్పటి పరిస్థితులను చూసి ముందు మనుషులలో నిగూఢమై ఉన్న మత, ఆర్థిక ద్వేషాలని సాంఘిక అసమానతలు రూపుమాపాలని హిందూ గ్రంథాలైన భారత రామాయణాలే కాక ఖురాన్ బైబిల్ మొదల గ్రంథాలను కూడా క్షుణ్ణంగా చదివారు ఎక్కడ అవమానం జరిగినా ఎదుర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో జరగబోయే గ్రామ సభలలో ప్రతి ఒక్కరూ పాల్గొని వారి సమస్యలని గ్రామసభయందు రిజిస్టర్ చేయవలసి ఉంది . మన గ్రామాలని, మన వార్డుల్ని బాగు చేసుకోవలసిన బాధ్యత మన చేతుల్లోనే ఉంది అసలు మనకి రాజ్యాంగము మీద అవగాహన లేకపోతే మనము మన హక్కులను అడగలేము. మేధావులైన పౌరులారా ప్రతి ఒక్కరూ గ్రామ సభలకు వార్డులలో గ్రామాల్లో హాజరు కావలసిందిగా ఐక్యవేదిక తరపున మహిళా న్యాయవాది శివ పార్వతీ పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఐక్య వేదిక నెల్లూరు జిల్లా కన్వీనర్ శివ పార్వతీతోపాటు లాయర్ సత్యనారాయణ, డాక్టర్ రఫీ, రామ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, నారాయణమ్మ, సెల్వి రేణుక, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని అగ్నిమాపక కేంద్ర ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ముందుగా కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి అగ్నిమాపక అధికారి ఎం.చంద్రమౌళి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ.. విధి నిర్వహణలో అసువులు బాసిన అగ్నిమాపక సిబ్బందికి నివాళు లు అర్పించడం వారి విధుల్లో చేసిన త్యాగాలను గుర్తుగా ఈ వారోత్సవాలను జరుగుతాయన్నారు ప్రతిరోజు అగ్నిమాపక కేంద్ర పరిధిలో వివిధ కార్యక్రమాల ద్వారా అగ్ని ప్రమాదాలను ఎలా నివారిం చాలో వివరించనున్నామన్నారు అలాగే అగ్ని ప్రమాదాలు సంభవించి నప్పుడు 101, 08629 249101, 9963735466 నంబర్లను సంప్రదించాలన్నారు. తొలి రోజు పట్టణంలో పలు కూ డళ్ళలో అగ్నిప్రమాదాలు పై అవగాహన కార్యక్రమం, కరపత్రాలలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అదాని కృష్ణపట్నం పోర్టులో జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదానికృష్ణపట్నం పోర్టులో సోమవారం అగ్నిమాపక వారోత్సవ కార్యక్రమం ప్రారంభమైంది. అగ్నిమాపక భద్రత చాలా ముఖ్యమైనదనీ ప్రతి ఉద్యోగి, కార్మికుడు, వ్యాపారసహచరులు ఇతర వాటాదారులు, ఉద్యోగులు వారి కుటుంబాలతో పాటు సాధారణ ప్రజలలో కూడా భద్రతా అవగాహనను కలిగించాలని అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ అన్నారు. 80వ జాతీయ అగ్నిమాపక సేవా దినోత్సవ వేడుకల్లో వివిధ విపత్తుల కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఎకెపిఎల్ సీఈఓ మాట్లాడారు. ప్రమాదాలను తగ్గించడంలో సంసిద్ధత యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు. సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించడానికి ఎకెపిఎల్ అగ్నిమాపక విభాగం అవిశ్రాంత సేవ, అంకితభావాన్ని ఆయన ప్రశంసించారు. అగ్నిమాపక శాఖకు చెందిన




నైపుణ్యం కలిగిన సిబ్బంది నిర్వహించిన ప్రత్యక్ష అగ్ని ప్రదర్శన ఈ వేడుకలో ఒక ముఖ్యాంశం అన్నారు. ఈ సందర్భంగా భద్రత ప్రతిజ్ఞను చేశారు ఈ కార్యక్రమంలో పోర్టు ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## భీమ్ రావు అంబేద్కర్ జయంతి వేడుకలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు గారి అధ్యక్షతన డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ జయంతి సందర్భంగా వారిని పూలమాలతో అలంకరించి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారి గొప్పతనాన్ని కీర్తిస్తూ భారతదేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. నేటికీ వారు రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఒక స్ఫూర్తిగా నిలబడి భారతీయ పౌరులందరూ వారి హక్కులను అవకాశాలను అందిపుచ్చుకోవటంలో అందరూ కలిసి సమ సమాజాన్ని స్థాపించడంలో స్ఫూర్తి దాతగా నిలిచారని వైద్య ఆరోగ్య సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్ సోమేశ్వరరావు హెల్త్ క్రికెటర్ ఎన్ హరిప్రసాద్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు ఫార్మసిస్టు కోటేశ్వరరావు ఆరోగ్య కార్యకర్తలు వాసుదేవరావు రమణయ్య కొండలరావు స్టాఫ్ నర్స్ లక్ష్మీ మాధురి ఎఫ్ఎన్ఓ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశ్రమంలో అంబేద్కర్ జయంతి వేడుకలు




**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పల్లిపాడు గ్రామంలో ఉన్నపినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. తొలుత కమిటీ సభ్యులు గంపల మంజుల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగాఅన్నిటికి మించి సామాజిక సంస్కర్తగాఆయన అందించిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. అంటరాని తనంపై అలుపెరగని పోరు చేశారని తెలిపారు. దళితులు, గిరిజనులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సర్వసత్తాక సార్వభౌమాధికారం ఉండాలంటూ రాజ్యాంగాన్ని రూపొందించాలని నేటి తరం యువత ఆయన నాదర్శవంతంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం.. నేత్రపర్వంగా రథోత్సవం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని యర్రబల్లి పాలెంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది అదేవిధంగా రథోత్సవం నేత్రపర్వంగా జరిపించారు స్వామివారిని అమ్మవార్ల కు ఉదయాన్నే ఉభయ కర్తలు సమర్పించిన పూజా సామాగ్రి మరియు పట్టు వస్త్రాలను అందుకుని ప్రత్యేక అభిషేకములు పూజా కార్యక్రమాలను జరిపించారు. స్వామి వారిని అమ్మవార్లను గజవాహనంపై ఉత్సవంగా ఊరేగిస్తూ కళ్యాణ వేదికకు చేర్చారు. మార్గమధ్యంలో భక్తులు ఏర్పాటు చేసిన చలవ పందిళ్లలో సేదతీరుతూ భక్తుల నైవేద్యాలను స్వీకరిస్తూ స్వామివారి ముందుకుసాగారు. బాణాసంచా పేలుళ్ళతో మంగళ వాయిద్యాలతో భక్తుల గోవింద, చెన్నకేశవ నామాలతో స్వామి వారు కళ్యాణ వేదికకు చేరుకున్నారు. కళ్యాణ వేదికలో వధూవరులు ఎదురెదురుగా అధిష్టింప చేశారు. వేద పండితులు సాంప్రదాయబద్ధంగా శాస్త్రయుక్తంగా వేద మంత్రాలతో కళ్యాణ తంతును నిర్వహించారు హిందూ ధర్మ వివాహ ఘటన కనులకు కట్టినట్లు చూపుతూ జిలకర బెల్లం వధూవరులకు ఒకరిపై ఒకరు తలపై ఒకరు ఉంచి మంగళసూత్రాన్ని భక్తులకు చూపుతూ ఆ తంతు నిర్వహించారు. తదుపరి ముత్యాల తలంబ్రాలను పోయించారు మాల మార్పిడి ఘట్టాన్ని నృత్యం చేస్తూ స్వామివారి మాలను అమ్మవారికి అమ్మవారి మాలలను స్వామివారికి ద రింప చేశారు. ఈ ఘట్టం భక్తులకు ఆనంద పరవశం కలిగించింది అనంతరం భక్తులకు తలంబ్రాలు తీర్థ ప్రసాదములు పంపిణీ చేశారు తదుపరి స్వామివారు అమ్మవారు పురవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తూ ఆలయాన్ని చేరుకున్నాడు.

**నేత్రపర్వంగా రథోత్సవం :** కల్యాణోత్సవం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవం నేత్రపర్వంగా జరిగింది కళ్యాణోత్సవ తదుపరి గ్రామోత్సవం జరిపించుకుని స్వామి వారు రథం పై ఊరేగింపుకై సిద్ధమయ్యారు. నాళం సురేష్ ధర్మపత్ని సుజనా కుమారులు సుశాంత్ ప్రణీత్ రమణ ఉభయ కర్తలుగా స్వామివారి పూజా సామాగ్రిని ఆలయానికి చేర్చారు వారు చేర్చిన సామాగ్రితో స్వామివార్లను ప్రత్యేకంగా పూజలు నిర్వహించి సర్వాంగ సుందరంగా అలంకరించి పీఠంపై ఉంచారు. రధాన్ని రంగురంగుల తో కనువిందు కలిగేటట్లుగా అలంకరించారు. ఆ రథంపై స్వామివారి పీఠాన్ని ఉంచారు. రధానికి ప్రత్యేక పూజలు జరిపి ఎలాంటి ఆటంకాలు కలగకుండా నిర్విఘ్నంగా రథోత్సవం జరగాలని కోరుకుంటూ గుమ్మడి కాయలు దిష్టి తీసి కొట్టారు వెంటనే వేద పండితులు రథంపై ఆసీనుడై రథం ముందుకు కదిలేందుకు స్వామి వారి జెండాను ఉపారు. రథాన్ని లాగేందుకు యువత పోటీలు పడి ముందుకు వచ్చారు రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు డీఎస్పీ వెంకటరమణ కలిగిరి ఉదయగిరి సిఐలు ఇతర పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు గోవింద నామాలు





జై చెన్నకేశవ జై జై చెన్నకేశవ అంటూ మంగళ వాయి ద్యాల నడుమ రథాన్ని ముందుకు లాగారు దారిపొడవు నా భక్తులు అశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకు నేందుకు బారులు తీరారు అసలే ఎండ వేడిమి ఎక్కువ కావడంతో భక్తుల దాహార్తిని తీర్చేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ రస్నా పెరుగన్నం మంచినీరు పులి హోర తదితర వాటిని భక్తులకు అందుబాటులో ఉంచారు భక్తులకు ఎండ తాకిడి నుండి తప్పించుకు నేందుకు ట్రాక్టర్లతో నీటిని రహదారి వెంబడి పోయిం చారు ప్రతి కూడలి నందు భక్తులు స్వామివారికి కాయ కర్పూరం గుమ్మడి కాయలు పగులగొట్టి మొక్కులు తీర్చుకున్నారు. స్వామి వారు తన చల్లని చూపులతో భక్తులకు దర్శనం కలిగిస్తూ వెళ్లారు. ఈ కార్యక్రమాల ను స్వామివారి భక్త బృందం ఆలయ ఈవో శాంతయ్య ధర్మకర్త గణపం సుదర్శన్ రెడ్డిలు పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుం డా కావలి డీఎస్పీ పి.శ్రీధర్, కలిగిరి సీఐలు ఎంవి నారా యణ, వింజమూరు ఎస్ఐలు వీర ప్రతాప్, కలిగిరి ఎస్ఐ ఉమాశంకర్, ఉదయగిరి ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, కొండాపురం ఎస్ఐ వెంకట్రావు ఇతర పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమానికి వింజమూరు పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని కనులారా తిలకించి కాయ కర్పూరం చెల్లించి ముక్కలు చెల్లించుకున్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.. అంబేద్కర్

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ రూపశిల్పి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడు కలను వింజమూరులో స్థానిక బంగ్లా సెంటర్ నందు ఏడిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత డిఎం అండ్ హెచ్ఓ కె.మాశిలామణి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం ఆయన చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వారి అభ్యు న్నతి కోసం తన జీవితం మొత్తము కృషి చేసినటు వంటి మహోన్నత వ్యక్తి అంబేద్కర్ ని కొనియా డారు. భారత రాజ్యాంగాన్ని రూపుదిద్ది మనకు అందించిన గొప్ప విజ్ఞాన ఘనిగా ఆయన నిలిచారన్నారు.సమాజంలో ఉన్న దురాచారాలను రూపుమాపేందుకు అత్యంత కృషి చేశారన్నారు అట్టడుగు వర్గాలు నిమ్నజాతుల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు అన్నారు. రాజ్యాం గంలో ప్రజలందరికీ హక్కులు బాధ్యతలు కల్పిం చి మనకు అందించారన్నారు. చిన్నతనం నుండి ఆయన ఎన్నో అవమానాల గురై వీధి దీపాల కింద చదువుకొని ప్రపంచ మేధావిగా ఎదిగాడ న్నారు. ఆయన పుణ్యమా అంటూ సమ సమాజ సమానత్వం ఏర్పడిందన్నారు. ఆయన గొప్ప సంఘసంస్కర్త విజ్ఞాన వేత్త అభ్యుదయ వాది అలాంటి వ్యక్తి జయంతి జరుపుకోవడం మన అందరి అదృష్టంగా భావించాలన్నారు. ఈ విధం గా ఈ భూ భౌతిక ప్రపంచం ఉన్నంత వరకు ఎవరు వేనోళ్ల పొగడన ఈ భరతభూమి ఈ ప్రపంచం ఆయన రుణాన్ని తీర్చుకోలేనిది ఆకా శంలో మబ్బులు ఎన్నికైన అవిజ్ఞంగా వెలిగే మహోన్నత ద్రవతార డాక్టర్ బిఆర్ అంబేద్కర్



అని తెలిపారు. కార్యక్రమంలో ఏడిపిఎస్ నాయ కులు గుజ్జు చెన్నయ్య పెద్ద టి.చెన్నయ్య మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు డేగ మధు యాదవ్ వాగాల పెంచలయ్యఎం పెద్దన్న తిరుపా లు బాలయ్య భూదాల ప్రేమ దాస్ ఎమ్మార్పీఎస్ మహిళ నేత మందా సుజాత, ఆరి కొండ సురేష్ భోజనం ఆనంద్ గోసు మహేష్ గొంగటి జగదీష్ ఇతర నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో సేవా కార్యక్రమాలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో మల్లూరు గ్రామపంచాయతీ కేంద్రంగా దళితవాడ నందు సేవా కార్యక్రమాలు జరిగినాయి. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి సహకారంతో స్థానిక సర్పంచ్ దువ్వూరు విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంతో పాటు ఆయన సోదరులు హరి ప్రసాద్ రెడ్డి, హేమంత్ రెడ్డిలు ఈ కార్యక్రమాన్ని గ్రామ స్తులు చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అన్నదానం కార్యక్రమంతోపాటు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. అదేవిధంగా కృష్ణపట్నం పోర్ట్ సహకారంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహనీయుడని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, వెంకట్రావు, ప్రసాదు, మునిరత్నం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనం దంపతులతో ఎంపీ గురుమూర్తి భేటీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మని, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డిని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని చింతారెడ్డిపాళెం లోని వారి నివాసం నందు తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు (ఆర్ఎస్ఆర్), రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ శ్యామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ : ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి ప్రదాత చంద్రబాబు సహకారంతో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి ముందుకు సాగిపోతున్నారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలములోనే 3, 50,59,206. లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. సోమవారం 26 మంది లబ్ధిదారులకు 30,49,714 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ కావలి రెండో స్థానంలో ఉందని జిల్లాలో నెంబర్వన్ స్థానంలో ఉన్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రోజుకు 18 గంటలు కష్టపడి పని చేస్తున్నారని నమోదు చేసుకున్న నెల రోజుల్లోనే సీఎం సహాయనిధి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ను అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద అందుబాటులోకి రాని వైద్య ఖర్చులు సీఎం సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి : కాంగ్రెస్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రతత్వమే ఊపిరిగా దేశ ప్రజలను ఒక్కతాటిపై నడిపించి, రాజ్యాంగ రూపకల్పన చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు బిజెపి పాలన వలన రాజ్యాంగ సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయని, భారతీయ సమాజం వైషమ్యాలతో నిండి పోయిందని మతపరంగా దేశాన్ని విడగొట్టేందుకు బిజెపి కుట్రలు పన్నుతున్న దని, సౌమ్యులైన మెజార్టీ హిందువుల మనోభావాలను రెచ్చగొడుతున్నారని ఆర్ఎస్ఎస్ ఉచ్చులో ఎవరు పడద్దని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కిరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. టిడిపి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల మనోభావాలు దెబ్బతీసేలా వక్ఫ్ చట్టానికి మద్దతు ఇచ్చారని భయంగుపెట్లో ప్రజలు ఉన్నారని, రాష్ట్రంలో నిరుద్యోగం, ప్రత్యేక హోదా విభజన హామీలు,పోలవరం, మరియు సూపర్ సిక్స్ విస్మరించి మతాల మధ్య చిచ్చుకు కారణం అవుతున్నారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను కలుపుకొని ప్రత్యేక హోదా సాధిస్తుందని అంబేద్కర్ సాక్షిగా ప్రమాణం చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై రాసిన పాట సిడిని ఆవిష్కరించారు. జై సంవిధాన్ కార్యక్రమంలో ఇంటింటికి కాంగ్రెస్ పాదయాత్ర కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆశయాలను గాంధీ శాంతి మార్గంలో ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కే సంజయ్ కుమార్ ఇర్ఫాన్, జనరల్ సెక్రటరీ అడ్వకేట్ సుధీర్, ధనుంజయ్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేష్, రాజశేఖర్ రెడ్డి, రూరల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మల్లికార్జున్ రెడ్డి, సిటీ కాంగ్రెస్ నాయకులు అల్లావుద్దీన్, హనీప్ సేవాదళ్ సుజాత, బద్రీనాథ్, రషీద్, అష్రాఫ్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవంలో ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** జై చెన్నకేశవ అంటూ ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శ్రీ చెన్నకేశవ స్వామి రథాన్ని లాగారు. వింజమూరు పట్టణంలోని యర్రబల్లి పాలెంలో వెలసియున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఏడవ రోజు సోమవారం రథోత్సవం కార్యక్రమం కన్నులు పండుగగా జరిపించారు. పాత బస్టాండ్ సెంటర్లో రథోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రథాన్ని లాగారు. ముందుగా ఆలయ ధర్మకర్త గణపం సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాలువా పూలమాలతో ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. అనంతరం రథోత్సవం సందర్భంగా శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం కమిటీ సింగంరెడ్డి రవి సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, జూపల్లి రాజారావు, కరకల మాలకొండారెడ్డి వసంత రావు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

### కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలి, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కావలి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో, ముసునూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద, ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద, బుడంగుంట ఇందిరమ్మ కాలనీ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ముసునూరు అంబేద్కర్ పార్క్‌లోని విగ్రహం వద్ద ఎమ్మెల్యే మొక్కను నాటారు. పార్కు అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. బ్రిడ్జి సెంటర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. బుడంగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా



వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమన్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని, అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కావలిలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిమానులు భారీగా పాల్గొన్నారు.



# మజ్జిగ ప్యాకెట్లు వితరణ

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు ఎర్రబల్లి పాలెంలో వెలసి ఉన్న శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవం సందర్భంగా సోమవారం నడిమూరు లోని కీర్తిశేషులు యల్లాల చిన్న వెంకటరెడ్డి, పుల్లమ్మ జ్ఞాపకార్థం వెయ్యి మజ్జిగ ప్యాకెట్లను రథోత్సవానికి వచ్చిన భక్తులకు వితరణ చేయడం జరిగింది. అంతేకాకుండా స్వామివారికి గుమ్మడికాయలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ యల్లాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వింజమూరులో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారని ఈరోజు జరిగిన రథోత్సవానికి వింజమూరులోని భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా అనేక వేల మంది విచ్చేసారని భక్తులు సేద తీరేదానికి తమ తల్లిదండ్రుల పేరుతో నిర్మించిన బస్సు షెల్టర్ ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని ఈ సందర్భంగా 1000 మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు వితరణ చేయడం జరిగిందని తెలియజేశారు అదేవిధంగా శ్రీ సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ అకాడమీ డైరెక్టర్ సురేంద్ర రాజు ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు యల్లాల రఘురామిరెడ్డి, అనిల్ కుమార్‌రెడ్డి, పునీత్‌రెడ్డి, బయ్యప్పరెడ్డి శివ కుమార్‌రెడ్డి, పులిచెర్ల వెంకటనారాయణ రెడ్డి వనిపెంట సుబ్బారెడ్డి, మద్దూర్ గోపాల్ రెడ్డి, మందాడి శ్రీనివాసులురెడ్డి తిరుపాలు రెడ్డి తెలదాల రవి తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ జై సంవిధాన్ జై బాపు : కాంగ్రెస్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జై సంవిధాన్, ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు సి డబ్ల్యు సి మెంబర్ శ్రీ కొప్పుల రాజు సూచన మేరకు రాజ్యాంగాన్ని కాపాడుకుందాం కార్యక్రమం ద్వారా అంబేద్కర్ ఆశయాలను, గాంధీ శాంతి మార్గంలో ప్రజల్లోకి తీసుకెళ్లే పాదయాత్ర కార్యక్రమం సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కే.సంజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ సుధీర్, రూరల్ ఇంచార్జ్ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని నెల్లూరు సిటీ పరిధిలో తీసుకువెళ్ళనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా అహ్మదాబాద్ తీర్మానాన్ని అమలు చేస్తామని డిసిసి అధ్యక్షులు దేవకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా ఇంచార్జ్ ఎం.గోపాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉడతా వెంకట్రావు యాదవ్, ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిటీ ఉపాధ్యక్షులు ఇర్ఫాన్ సుష్మిత రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లావుద్దీన్, బద్రి, రషీద్, సేవాదళ్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మాజీ మంత్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి, వైఎస్సీపీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నెల్లూరులోని వారి నివాసంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట మండల వైసిపి కన్వీనర్, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు, వైసీపీ సీనియర్ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో అగ్నిమాపక వారోత్సవాలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు అగ్నిమాపక కేంద్రంలో సోమవారం నుంచి అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వైద్యాధికారి గోపీనాథ్ పాల్గొని అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. అగ్ని ప్రమాదాల సమయంలో వాడే సామాగ్రిని అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శించారు. అనంతరం అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలా అవగాహన కలిగి ఉండడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ఆస్తి ప్రాణ నష్టం వాటిల్లకుండా ఉంటుందని తెలిపారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని సైదాపురం గ్రామపంచాయతీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సైదాపురం సర్పంచ్ వెందోటి శారద. ఉప సర్పంచ్ బొల్లిగర్ల శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు తొలగించేందుకు ఆయన ఎనలేని కృషి చేశారని తెలియజేశారు. అలాగే భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ రోజుకీ సమాజంలో గిరిజనులు, దళితులే ఎక్కువ పేదరికంలో ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైదాపురం పంచాయతీ సెక్రెటరీ ఇంద్రాణి, వార్డ్ మెంబర్స్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని టీడీపీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన టీడీపీ శ్రేణులు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిధి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత దేశ నిర్మాణంలో బాబా సాహెబ్ అంబేద్కర్ పోషించిన పాత్ర, వారు అందించిన సేవలను కొనియాడారు. దేశంలోనే కాదు ప్రపంచ మేధావిగా కీర్తించబడిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని తెలియజేశారు. బడుగు, బలహీన, అణగారిన ప్రజలకు రాజ్యాంగ రక్షణ కల్పించిన వ్యక్తి అని, దేశ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి దేశ ప్రజల కోసం, అణగారిన ప్రజల హక్కుల కోసం రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. అదేవిధంగా విభిన్న సంస్కృతులు, భాషలు, కులాలు, మతాల సమ్మేళనమైన భారతదేశంలో ప్రతి ఒక్కరు ఐక్యంగా, స్వేచ్ఛగా జీవించే హక్కులను రాజ్యాంగం ద్వారా కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అని ఆయన స్ఫూర్తి తో బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ఎన్‌టిఆర్, నారా చంద్రబాబు నాయుడు తమ ప్రభుత్వ హయాంలో అమలు పరిచారని తెలిపారు. వైసీపీ తమ 5ఏళ్ల పాలనలో బడుగు బలహీన వర్గాల పై దాడులకు తెగబడటమే కాకుండా వారికి అందుతున్న సంక్షేమ పథకాలను రద్దు చేసి అంబేద్కర్ గారి ఆశయాలకు తూట్లు పొడిచారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నెలకొన్నాక తిరిగి వారికి రక్షణ కల్పించి, వారికి అందుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి ఫలాలను పునరుద్ధరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రవణయ్య మాట్లాడుతూ.. భిన్న జాతుల హక్కుల కోసం, రిజర్వేషన్‌ల సాధన కోసం, వారిలో చైతన్యం నింపడం కోసం అహర్నిశలు శ్రమించిన



వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆయన భారత రాజ్యాంగ నిర్మాణంతో, విలువైన సూచనలతో భారత జాతికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడు, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగనిపోరాటం సాగించిన గొప్ప వ్యక్తి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. ఆయన జయంతి వేడుకలను ప్రపంచ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారని అంబేద్కర్ ఆశయా సాధనే లక్ష్యంగా తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలను అందిస్తున్నారు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శైలేంద్ర బాబు, నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల. మధు, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు పిఎల్ రావు, కార్యాలయం కార్యదర్శి ఊరందూరు సురేంద్ర, తెలుగు మహిళా అధ్యక్షురాలు పనబాక భూ లక్ష్మి, ఐటీడీపి అధ్యక్షుడు షేక్ రసూల్, వాణిజ్య విభాగం అధ్యక్షులు దర్శి హరికృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు అమ్ముల్లా, చేనేత సంఘం నాయకులు ఆశం సురేష్, నన్నే సాహెబ్, శివాచారి, తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి కొమరిగిరి విజయమ్మ, పొత్తూరు శైలజ, నగర మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి, శైలేంద్ర బాబు, ధర్మవరపు గణేష్, బ్రహ్మం గుప్తా, ఖజానా బ్రహ్మయ్య, ఆనంద్, అబూ బకర్, తెలుగు మహిళ నేత శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.. అంబేద్కర్



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ రూపశిల్పి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సైదాపురంలో స్థానిక అంబేద్కర్ దళిత మండల కమిటీ సభ్యులు, ఎమ్మార్పీ ఎస్, ఎంఈఎఫ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఆయన చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ అంబేద్కర్ సందర్భంగ అంబేద్కర్ మండల దళిత కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం తన జీవితం మొత్తం కృషి చేసినటువంటి మహోన్నత వ్యక్తి అంబేద్కర్‌ని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రూపుదిద్ది మనకు అందించిన గొప్ప విజ్ఞాన ఘనిగా ఆయన నిలిచారన్నారు. సమాజంలో ఉన్న దురాచారాలను రూపుమాపేందుకు అత్యంత కృషి చేశారన్నారు. అట్టడుగు వర్గాలు నిమ్నజాతుల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు అన్నారు. రాజ్యాంగంలో ప్రజలందరికీ హక్కులు బాధ్యతలు కల్పించి మనకు అందించారన్నారు. చిన్నతనం నుండి ఆయన ఎన్నో అవమానాల గుర్రై వీధి దీపాల కింద చదువుకొని ప్రపంచ మేధావిగా ఎదిగాడన్నారు ఆయన పుణ్యమా అంటూ సమ సమాజ సమానత్వం ఏర్పడిందన్నారు ఆయన గొప్ప సంఘసంస్కర్త విజ్ఞాన వేత్త అభ్యుదయ వాది అలాంటి వ్యక్తి జయంతి జరుపుకోవడం మన అందరి అదృష్టంగా భావించాలన్నారు ఈ విధంగా ఈ భూ భౌతిక ప్రపంచం ఉన్నంతవరకు ఎవరు వేనోళ్ల పొగడన ఈ భరత భూమి ఈ ప్రపంచం ఆయన రుణాన్ని తీర్చుకోలేనిది ఆకాశంలో మబ్బు లు ఎన్నికైన అవిజ్ఞంగా వెలిగే మహోన్నత ద్రవతార డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ దళిత మండల కమిటీ అధ్యక్షులు మల్లారపు పెంచలయ్య (రెడ్డి), ఉపాధ్యక్షులు, కట్ట రమణయ్య, గౌరవాధ్యక్షులు, కె.మస్తానయ్య, ఎంఈఎఫ్ రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ డాక్టర్ ఆదిశేషు, ఎంఈఎఫ్ వెంకటగిరి ఇంచార్జ్ భాస్కర్, ఎంఈఎఫ్ జిల్లా నాయకుడు నల్లిపాక వీరాగయ్య, ఎంఈఎఫ్ మండల అధ్యక్షులు మంగళపూరి చిరంజీవి, నక్కిన బోయిన గంగాధర్, ఇదితరులు పాల్గొన్నారు.

## చుంచులూరులో అంబేద్కర్ జయంతి



**మర్రిపాడు, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను చుంచులూరు గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమనీ, బడుగుల జీవితాల్లో వెలుగులు నింపడానికి జన్మించిన కారణజన్ముడనీ, భారత రాజ్యాంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన మహనీయుడనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో చుంచులూరు, గంగపాలెం, రాజుపాలెం, కొత్తపల్లి, పడమటినాయుడుపల్లి, అనంతపురం తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు బి.ఆర్ అంబేద్కర్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** భావితరాలకు ఆదర్శప్రాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు అన్నారు. ఆయన సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చత్రపటానికి పూలమాలవేసి తోటి సిబ్బందితో కలిసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఇంచార్జ్ తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ రెవెన్యూ సిబ్బందితో కలిసి నివాళులర్పించడం జరిగింది.

## అశ్వవాహనం పైన రాములవారు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వేంచేసి యున్న శ్రీ శబరి శ్రీరామ క్షేత్రంలో సోమవారం ఉదయం 8 గంటలకు రాముల వారికి హెూమము, బలిహరణ 9 గంటలకు వసంతోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం హెూమం, బలిహరణ, రామకోటి స్తూపమందు పారువేట ఉత్సవం, 5.30 గంటలకు చోర సంవాదము, ఆయుధ పూజ నిర్వహించారు. సాయంత్రం హారతి తీర్థ ప్రసాదములు భక్తులకు అందచేసినారు. రాత్రి అశ్వవాహనం పైన శ్రీరాములవారు నగరోత్సవం నిర్వహించారు. రాత్రి 8.30 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఉభయకర్తలుగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జ్యోతిలు వ్యవరించారు. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. అని ఆలయ అర్చకులు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వరిని గ్రామానికి చెందిన రామకృష్ణ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబానికి దాతలు నట్టం గోపాల్ రోహిణిలు దంపతులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన రామకృష్ణ అనారోగ్య కారణంగా మృత్యుండగా ఈ విషయం తెలుసుకున్న దాతలు గోపాల్ ఆమె సతీమణి రోహిణిలు బాధితు కుటుంబానికి 5వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి




**విడవలూరు, మేజర్‌న్యూస్ :** గ్రామస్థాయిలో నెలకొన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కార్యదర్శి విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని వరిణి గ్రామంలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని సోమవారం గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను సర్పంచ్ మల్లికార్జున్ రావు దృష్టికి కానీ లేదా తన దృష్టికి గాని తీసుకురావాలని ఆమె కోరారు. వీటిలో ప్రాధాన్యత అనుసరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సైదాపురం మండల బిజెపి కార్యాలయం నందు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన సైదాపురం లోని వివిధ ప్రభుత్వ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదితర గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి స్థానిక ప్రజలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల బిజెపి నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కడు పాటుపడాలని అంతేకాకుండా ఆయన అడుగుజాడల్లో నడవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ చాంద్ బాషా, మండల అధ్యక్షురాలు, సరసమ్మ, పసుపల నరసయ్య గ్రామ ప్రజలు దళిత సంఘ నాయకులు ఇది ఇతరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దాసరపల్లి గ్రామ సమీపంలో ఉపాది హా మీ పనులు చేస్తున్న కూలీలపై తేనెటీగలు దాడి చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు గ్రామానికి సమీపంలో గల నీటి కుంటలో సుమారు 80 మంది కూలీలు పూడికతీత పనులు నిర్వహిస్తున్నారు. కుంట ప్రాంతంలో దట్టంగా ముళ్ళకంప అల్లుకొని ఉండడంతో దానిని తొలగించేందుకు నిప్పు పెట్టారు. దీంతో ఆ ప్రాంతంలో పొగకమ్ము కోవడంతో పొదల్లో ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా లేచి కూలీలపై దాడి చేశాయి. ఈ ప్రమాదంలో పదిమంది కూలీలపై తేనెటీగలు దాడి చేసి గాయపరిచాయి. వారిని క్షేత్ర సహాయకుడు సయ్యద్ యూనస్ చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం : కేవీపీఎస్

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీఆర్‌సి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య ఆలూరి తిరుపాలు మాట్లాడుతూ.. అంబేద్కర్ అందరివాడని భారత రాజ్యాంగంలో దేశ ప్రజలందరికీ హక్కులు కల్పించిన మహనీయుడని అలాంటి మహనీయుని ఆశయాలకు తూట్లు పొడిచేలా కేంద్రంలోని పాలకులు జాత్యహంకార ధోరణిని ప్రదర్శిస్తున్నారని మైనార్టీలను దళితులను అణిచివేయాలని లౌకిక రాజ్యాంగానికి ముప్పు తెచ్చేలా చేస్తున్నారని, దీనిని చూస్తూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మాట్లాడకపోవడం అన్యాయమని, రాబోయే రోజుల్లో ప్రజలు ఈ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతారని ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత మనందరి పైన ఉందని దీనికోసం ప్రతి



ఒక్కరూ ప్రతిన బూనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ప్రజాసంఘాల నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, గండవరపు శేషయ్య అల్లాడి గోపాల్, జి.సుధీర్ పచ్చ కిరణ్ నందిపాటి మాలకొండయ్య, డాల్ శ్రీధర్, శ్రీపతి వెంకయ్య పాదర్తి మస్తానయ్య, శ్రీపతి దయాకర్, పసల వెంకటరమణయ్య శ్రీపతి చిన్న వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు అంబేద్కర్ : ముక్కు రాధాకృష్ణ గౌడ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని విఆర్సి సెంటర్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. పై కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని జనతా వాకర్స్ అసోసియేషన్ నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయమని, అంబేద్కర్ యావత్ ప్రపంచానికే నాయకుడని ఏ ఒక్క జాతికి ఏ ఒక్క ప్రాంతానికి, కులానికి నాయకుడు కాదని అంబేద్కర్ అందరివాడని ఆయన అన్నారు. అలాగే అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని ఆయన మహా మేధావి అని సంఘసంస్కర్తని ఆర్థిక నిపుణుడని రాజకీయ మేధావి అని కొనియాడారు. అలాగే మహిళలు, కార్మికులు, కర్షకులు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. అనంతరం జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాయల మధు మాట్లాడుతూ.. అంబేద్కర్ అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారని, అలాంటి మహానుభావుడిని స్మరించుకోవడం చాలా సంతోషం అని ఆయన ఆశయ ఆదర్శాల కోసం తాము నిరంతరం పనిచేస్తామని, అలాగే తమ సంస్థ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నామని తద్వారా ఆయనకి ఘనమైన నివాళి అర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిషన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి. సురేష్ రెడ్డి, పి.సురేందర్‌రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల. రాజేశ్వరమ్మ మహిళా మోర్చా అధ్యక్షురాలు కరణం సుభాషిని కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బహుముఖ ప్రజ్ఞశాలి బీఆర్ అంబేద్కర్ : ఎమ్మెల్యే కాకర్ల

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ పితామహుడు సామాజిక సంఘసంస్కర్త న్యాయవేత్త ఆర్థిక తత్వవేత్త భారతదేశంలోని దళిత నిమ్న వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి ఆలు పెరగని పోరాటం చేసిన నేత శ్రీ జనార్ధరకుడు బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కొనియాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని వింజమూరులోని బంగ్లా సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న పేద వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. సమాజంలో నెలకొన్న సామాజిక, ఆర్థిక అసమానతలను రూపుమాపి సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని గుర్తు చేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం తమ కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, గత ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, ఎస్సీ కార్పొరేషన్, ఎస్టీ కార్పొరేషన్ లను తిరిగి ప్రారంభించి ఆయా వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామని, వారి సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా



తామంతా పని చేస్తూ వారికి అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి డిఎంఅండ్ హెచ్ఓ కే.మాశిలామణి మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు ఏడిపిఎస్ నాయకులు గుజ్జు చెన్నయ్య బండారు లక్ష్మణ్ అరుకొండ సురేష్, సీనియర్ దళిత నాయకులు వాగాల పెంచలయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగ పట్ల వెంగయ్య భూదాల ప్రేమ దాస్ మూర. పెద్దన్న భోజనపుఆనంద్ గోసు మహేష, సోక, రమేష్ కే.చంద్రశేఖర్ జై.జగదీశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ జయంతి




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ మధ్యప్రదేశ్‌లోని మోవ్ కంటోన్మెంట్‌లో ఏప్రిల్ 14, 1891న జన్మించారని, ఆయన భారత రాజ్యాంగ నిర్మాతలలో ఒకరు. ఆయన చాలా ప్రసిద్ధ రాజకీయ నాయకుడు, ప్రముఖ న్యాయవేత్త, బౌద్ధ కార్యకర్త, తత్వవేత్త, మానవ శాస్త్రవేత్త, చరిత్రకారుడు, వక్త, రచయిత, ఆర్థికవేత్త, పండితుడు సంపాదకుడు కూడా అని ఎంపీడీఓ వి.శైలేంద్ర కుమార్ కొనియాడారు. అనంతరం నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ చిత్ర పటానికి మండల అధ్యక్షుడు బి.విజయ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వేదగిరి పై స్వాతి నక్షత్ర విశేష పూజలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి యున్న వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం నందు సోమవారం నాడు స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా మూలవిరాట్‌కు స్నపన తిరుమంజనం, తిరుప్పావడ సేవ కార్యక్రమాలు వేదపండితుల వేద మంత్రోచ్చారణ ల మధ్య వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, ఆలయ మాజీ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు, అర్చకులు కృష్ణమా చార్యులు, అప్పలా చార్యులు, రాఘవా చార్యులు, మురళీధరా చార్యులు, భక్తులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక అగ్నిమాపక శాఖా కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఫైర్ అధికారి అశోక్‌కు మార్ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను సోమవారం ఉదయగిరి అటవీ శాఖాధికారి బీఎస్ కుమారరాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్నిప్రమాదాల నివారణపై అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పర్చాలన్నారు. అగ్ని ప్రమాదాల్లో ఆశువులుబాసిన ఉద్యోగులకు నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించి వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక, ఆటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళి : ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని వీఆర్‌సీ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి : ఎంపీపీ తూమాటి



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చేజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వారం ఘనంగా నిర్వహించారు. ఇదే క్రమంలో సచివాలయం నందు పంచాయతీ కార్యదర్శి శ్రీను ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి రామయ్య, ఇంజనీర్ అసిస్టెంట్ హరీష్, వార్డ్ నెంబర్లు సోమవరపు సంగీత, షేక్ రజాక్, హజరత్ బాబు, గ్రామస్తులు ఆత్మకూరు అనూర,బి నాగేంద్ర రెడ్డి, ప్రకాష్, వెంకటరమణ, బుడ్డయ్య, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చేజర్ల బస్టెండ్ సెంటర్లోని డా.బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరిపారు. మండల దళిత నాయుకులు బి వెంకటేశ్వర్లు, సోమవరపు హజరతయ్య, ఆత్మకూరు గణేష్, మన్నేపల్లి తిరుపతయ్య, ఎం.సురేష్, కామంచి హాజరతయ్య, ఆత్మకూరు అనూర, ఆత్మకూరు పోలయ్య, ఆత్మకూరు శ్రీను, ఆత్మకూరు తిరుపతి వారి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు..